సారయ్య వర్సెస్ కొండా

- రెండు వర్గాలుగా పార్టీ శ్రేణులు
- పోటాపోటీ కార్యక్రమాలతో కార్యకర్తల్లో అయోమయం
- సీఎం చిత్రపటాలకు క్షీరాభిషేకంతో మరోమారు బహిర్గతం

03

అక్షర దర్బార్

వెల ₹5

www.aksharadarbar.com

voice of the people

గురువారం 20, మార్చి 2025 | సంపుటి :02 | సంచిక :37 | పేజీలు :05

మీ పైనే కమిషనరేట్ కీర్తి ప్రతిష్టలు

- ముందస్తు సమాచారం సేకరించటమే మీ లక్ష్యం
- ఎస్బీ అధికారులు, సిబ్బందితో సీపీ సన్‌ప్రీత్ సింగ్

04

ఏడాదిలో ముగ్గురు..

- ఏసీబీ వలలో సబ్ రిజిస్ట్రార్లు
- గత జూలైలో పరకాల సబ్ రిజిస్ట్రార్ సునీత..
- మార్చి నెలలో మానుకోట సబ్ రిజిస్ట్రార్ తస్లీమా అరెస్ట్
- ఆదాయానికి మించి ఆస్తుల కేసులో రిమాండ్..
- తాజాగా ఏసీబీ వలకు స్టేషన్ ఘన్‌పూర్ సబ్ రిజిస్ట్రార్ రామకృష్ణ
- రూ. 18 వేలు లంచం తీసుకుంటుండగా పట్టివేత
- అక్రమాలకు అడ్డాగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు
- నిత్యం వార్తల్లో నిలుస్తున్న హన్మకొండలోని రిజిస్ట్రేషన్ ఆఫీస్
- ఇద్దరు సబ్ రిజిస్ట్రార్లు, పెద్ద సారుపైనా అనేక ఆరోపణలు !
- ఇటీవల అక్షరదర్బార్‌లో కథనాలు

05

వరంగల్ పోలీసులకు తెలంగాణలోనే ప్రత్యేక గుర్తింపు ఉంది. విప్లవోద్యమానికి పురిటిగడ్డగా ఉన్న జిల్లాలో లా అండ్ ఆర్డర్‌ను కంట్రోల్‌లో పెట్టి ప్రభుత్వం నుంచి ప్రశంసలు అందుకున్న రికార్డు ఉంది. అయితే.. కొద్దికాలంగా ఈ ప్రతిష్ట పూర్తిగా మసకబారుతోంది. కొందరు ఖాకీలు కర్తవ్యాన్ని పక్కనపెట్టి, ఆదాయ మార్గాలపైనే ప్రధానంగా దృష్టిసారించారనే ఆరోపణలున్నాయి. ముఖ్యంగా పీడీఎస్ రైస్, ఇసుక మాఫియాతోపాటు ఇతరత్రా మాఫియాలతో చేతులు కలిపి శాంతిభద్రతలను పూర్తిగా విస్మరించారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మరోపక్క.. భూతగాదాలు, సెటిల్‌మెంట్లలో తలదూర్చడమేగాక లైంగిక ఆరోపణలు, ఫోక్సో వంటి కేసులు నమోదయ్యాయి. ఈనేపథ్యంలోనే కొత్తగా బాధ్యతలు చేపట్టిన వరంగల్ నగర పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అస్తవ్యస్తంగా మారిన డిపార్ట్‌మెంట్‌ను మళ్లీ గాడినపెట్టేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. వరంగల్ పోలీస్ ప్రతిష్టను పెంచే లక్ష్యంతో సీపీ ముందుకు సాగుతున్నట్లు సమాచారం.

– అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

రంగంలోకి పోలీస్ బాస్

- ఈనెల 10న పోలీస్ కమిషనర్‌గా సన్‌ప్రీత్ సింగ్ బాధ్యతలు
- డిపార్ట్‌మెంట్‌ను గాడినపెట్టేందుకు రెడీ..
- పోలీస్ ప్రతిష్టను పెంచడమే లక్ష్యంగా అడుగులు
- అధికారుల పని తీరుపై నివేదికలు
- ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆఫీసర్లపై ప్రత్యేక దృష్టి
- లా అండ్ ఆర్డర్‌లో గతంలో వరంగల్ పోలీసులకు ప్రత్యేక గుర్తింపు
- కొద్దికాలంగా పూర్తిగా మసకబారుతున్న ప్రతిష్ట

02

- కర్తవ్యాన్ని పక్కనపెట్టిన కొందరు ఖాకీలు
- ఆదాయ మార్గాలపైనే ప్రధానంగా దృష్టి
- భూతగాదాలు, సెటిల్‌మెంట్లలో బిజీ..
- లైంగిక ఆరోపణలు, ఫోక్సో వంటి కేసులు నమోదు

ఛత్తీస్‌గఢ్ బీజాపూర్ అడవులు మరోసారి కాల్పుల మోతతో దద్దరిల్లాయి. ఒకేరోజు భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య జరిగిన రెండు వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 30 మంది నక్సలైట్లు హతమయ్యారు. బీజాపూర్‌లో 26 మంది, కాంకెర్ ప్రాంతంలో నలుగురు మావోయిస్టులు మరణించినట్లు అధికారులు తెలిపారు. ఈ ఎదురుకాల్పుల్లో జిల్లా రిజర్వ్ గార్డ్‌కు చెందిన ఒక జవాను అమరుడైనట్లు పేర్కొన్నారు. మరణాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. చనిపోయిన మావోయిస్టుల్లో తెలుగు రాష్ట్రాలకు, తెలంగాణకు చెందిన ముఖ్య నేతలు ఎవరైనా ఉన్నారా అనే అనుమానాలు కలుగుతున్నాయి.

– అక్షరదర్బార్, వరంగల్

- ఛత్తీస్‌గఢ్‌లో రెండు వేర్వేరు ఎన్‌కౌంటర్లు
- 30 మంది నక్సల్స్ హతం !
- ఎదురుకాల్పుల్లో జవాను సైతం మృతి
- మరణాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ?
- మృతుల్లో తెలంగాణ నేతలు ఉండొచ్చని అనుమానాలు !
- భారీ విజయం సాధించామన్న అమిత్ షా

ఎరుపెక్కిన దండకారణ్యం

05

రంగంలోకి పోలీస్ బాస్

- ఈనెల 10న పోలీస్ కమిషనర్‌గా సన్‌ప్రీత్ సింగ్ బాధ్యతలు
- డిపార్ట్‌మెంట్‌ను గాడినపెట్టేందుకు రెడీ..
- పోలీస్ ప్రతిష్టను పెంచడమే లక్ష్యంగా అడుగులు
- అధికారుల పని తీరుపై నివేదికలు ..
- ఆరోపణలు ఎదుర్కుంటున్న ఆఫీసర్లపై ప్రత్యేక దృష్టి
- లా అండ్ ఆర్డర్‌లో గతంలో వరంగల్ పోలీసులకు ప్రత్యేక గుర్తింపు
- కొద్దికాలంగా మసకబారుతున్న ప్రతిష్ట
- కర్తవ్యాన్ని పక్కనపెట్టిన కొందరు ఖాకీలు
- ఆదాయ మార్గాలపైనే ప్రధానంగా దృష్టి
- భూతగాదాలు, సెటిల్‌మెంట్లలో బిజీ..
- లైంగిక ఆరోపణలు, ఫోక్సో వంటి కేసులు నమోదు

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: వరంగల్ పోలీసులకు తెలంగాణలోనే ప్రత్యేక గుర్తింపు ఉంది. విప్లవోద్యమానికి పురిటిగడ్డగా ఉన్న జిల్లాలో లా అండ్ ఆర్డర్‌ను కంట్రోల్‌లో పెట్టి ప్రభుత్వం నుంచి ప్రశంసలు అందుకున్న రికార్డు ఉంది. అయితే.. కొద్దికాలంగా ఈ ప్రతిష్ట పూర్తిగా మసకబారుతోంది. కొందరు ఖాకీలు కర్తవ్యాన్ని పక్కన పెట్టి, ఆదాయ మార్గాలపైనే ప్రధానంగా దృష్టిసారించారనే ఆరోపణలున్నాయి. ముఖ్యంగా పీడీఎస్ రైస్, ఇసుక మాఫియాతోపాటు ఇతరత్రా మాఫియాలతో చేతులు కలిపి శాంతిభద్రతలను పూర్తిగా విస్మరించారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మరోపక్క.. భూతగాదాలు, సెటిల్‌మెంట్లలో తలదూర్చడమేగాక లైంగిక ఆరోపణలు, ఫోక్సో వంటి కేసులు నమోదయ్యాయి. ఈనేపథ్యంలోనే కొత్తగా బాధ్యతలు చేపట్టిన వరంగల్ నగర పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అస్థవ్యస్తంగా మారిన డిపార్ట్‌మెంట్‌ను మళ్లీ గాడినపెట్టేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. వరంగల్ పోలీస్ ప్రతిష్టను పెంచే లక్ష్యంతో సీపీ ముందుకు సాగుతున్నట్లు సమాచారం.

అధికారుల పనితీరుపై నివేదికలు

వరంగల్ పోలీస్ కమిషనర్‌గా సన్‌ప్రీత్‌సింగ్ ఈనెల 10న బాధ్యతలు చేపట్టారు. విధుల్లో చేరిన వెంటనే లా అండ్ ఆర్డర్ పై దృష్టిసారిం చినట్లు సమాచారం. అందులో భాగంగా ఇటీవల స్టేషన్ ఘన్‌పూర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. అంతేగాక కమిషనరేట్ పరిధిలోని పోలీస్‌స్టేషన్ల వారీగా పరిస్థితులు, జోన్లవారీగా అధికారుల పనితీరుపై నివేదికలు తెప్పించుకుంటున్నట్లు తెలుస్తోం ది. ఆరోపణలు ఎదుర్కుంటున్న ఆఫీసర్లపై ప్రత్యేకంగా దృష్టి పెట్టిన ట్లు డిపార్ట్‌మెంట్‌లో టాక్ వినిపిస్తోంది. గతంలో వరంగల్ రూరల్ జిల్లా ఓఎస్‌డీగా పని చేసిన అనుభవం సన్ ప్రీత్ సింగ్‌కు ఉంది. అప్పుడు డైనమిక్ ఆఫీసర్‌గా డిపార్ట్‌మెంట్‌లోనూ ప్రత్యేక గుర్తింపు దక్కించుకున్నారు. వరంగల్ సీపీగా రాక ముందు సూర్యాపేట జిల్లాలో ఎస్పీగా సమర్థవంతమైన విధులు నిర్వహించారనే పేరుంది.

సీఐలపై ఫోక్సో కేసులు

గత సంవత్సరం మార్చి 22న మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడ్డారనే మహిళ ఫిర్యాదుతో సీఐ బండారి సంపత్ పై కాకతీయ యూనివర్సిటీ పోలీసులు ఫోక్సో కేసు నమోదు చేశారు. అదే సంవత్సరం అక్టోబర్ 23న హనుమకొండ జిల్లా కాజీపేట పోలీస్ స్టేషన్‌లో మరో సీఐ రవికుమార్‌పై ఫోక్సో కేసు నమోదైంది. చట్టాన్ని కాపాడాల్సిన సర్కిల్ ఇన్ స్పెక్టర్లపై అత్యాచారం కేసు, అందులోనూ ఫోక్సో కేసు నమోదు కావడం వరంగల్ నగరంలో అప్పట్లో తీవ్ర చర్చనీయాంశమైంది.

ఎల్కతుర్తి ఎస్సైపై సస్పెన్షన్ వేటు

గత డిసెంబర్ 20న హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి ఎస్సై రాజ్‌కుమార్‌పై వేటుపడింది. విధుల్లో నుంచి ఆయన్ను సస్పెండ్ చేస్తూ అప్పటి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఉత్తర్వులు జారీ చేశారు. భూవివాదాల్లో తలదూర్చడం, కేసుల్లో ఇరు పక్షాల మధ్య సమన్వయంతో వ్యవహరించాల్సిన ఎస్సై సమస్యను పెంచే విధంగా విధులను నిర్లక్ష్యం చేశారన్న ఆరోపణలతోపాటు పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాకు సహకరించారన్న ఫిర్యాదులతో ఎస్సైని సస్పెండ్ చేశారని ఆరోపణలు వచ్చాయి.

వరుస మర్డర్లు.. చోరీ కేసులు

ట్రైసిటీ పరిధిలో ఈ సంవత్సరం ప్రారంభం నుంచి ఐదు చైన్‌స్నాచింగ్ కేసులు, గత డిసెంబర్ నుంచి నగరంలో ఇప్పటి మూడు మర్డర్ కేసులు నమోదయ్యాయి. ద్విచక్ర వాహనాలపై వచ్చి మహిళల మెడలో నుంచి గొలుసులు ఎత్తుకెళ్తున్నారు దుండగులు. ఇప్పటి వరకు చోరీ కేసులు సుమారు 40 చోటుచేసుకున్నాయి. లక్షల రూపాయల విలువ కలిగిన బంగారు, వెండి ఆభరణాలు, నగదు అపహరణకు గురైంది. వీటితోపాటు గంజాయి అక్రమ రవాణా చేస్తున్న, విక్రయిస్తున్న వ్యాపారులపై 47 కేసులు నమోదయ్యాయి. అలాగే 19 మహిళా కిడ్నాప్ కేసులు, 22 అత్యాచారం కేసులు, 91 వేధింపుల కేసులు నమోదవడం గమనార్హం. వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంకులో 2024 నవంబర్ 18న జరిగిన చోరీ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. దాదాపు 19 కిలోల బంగారం అపహరించగా కొందరు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకోగా.. మరికొందరు నిందితులు ఇంకా పరారీలో ఉన్నారు. నగలు కూడా పూర్తిస్థాయిలో రికవరీ కావాల్సి ఉన్నట్లు సమాచారం. అదేవిధంగా ఇటీవల వరంగల్ భట్టుపల్లి వద్ద జరిగిన యువ వైద్యుడి హత్య తీవ్ర చర్చనీయాంశమైంది. దాడి సమాచారం అందిన వెంటనే పోలీసులు స్పందించి ఉంటే డాక్టర్ బతికేవాడన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. దాడి జరిగిన ప్రదేశం మా పరిధిలోకి రాదంటూ మిల్స్‌కాలనీతోపాటు మడికొండ పోలీసులు తాత్సారం చేయడంపైనా విమర్శలు వెల్లువెత్తాయి.

సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి

అక్షర దర్బార్, శాయంపేట : శాసనసభలో ఎస్సీ వర్గీకరణ, బీసీలకు రిజర్వేషన్ల పెంపునకు చట్టబద్ధత చేయడం చరిత్రాత్మకమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోనీ అంబేద్కర్ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటిసారి సుప్రీంకోర్టు తీర్పుని అనుసరించి ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత చేసి వారి యొక్క దశాబ్దాల సుదీర్ఘ పోరాట కలను సాకారం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు. అలాగే బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం రిజర్వేషన్లను 42 శాతానికి పెంచి చట్టబద్ధత చేయడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాత్ర అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు చిందం రవి మార పెల్లి రవీందర్ వైనాల కుమారస్వామి మామిడిపల్లి సాంబయ్య హైదర్ రాజ్ కుమార్ కట్టయ్య కుమార్ రాజు మార్కండేయ వాల్పదాసు రాము ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు

ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే

ఇందిరమ్మ ఇండ్లతో పేదల్లో ఆనందం

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నెక్కొండ అక్షర దర్బార్: ఇందిరమ్మ ఇండ్లతో పేద ప్రజల్లో ఆనందం వెల్లివిరుస్తుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు.గురువారం మండలంలోని బొల్లికొండ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి భూమి పూజ చేసి ముగ్గులు పోశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసినస సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇల్లు లేని అర్హులైన ప్రతి నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ప్రజలు ఎవరు ఆందోళన చెందకూడదని సూచించారు ఎస్సీ,ఎస్టీలకు ఇంటి నిర్మాణానికి ఆరు లక్షల రూపాయలు, బీసీ ఇతర సామాజిక వర్గాలకు ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యుడు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,పెండెం రామనంద్, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్,నెక్కొండ మండల అధ్యక్షులు బక్కి అశోక్,పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్,రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మరెడ్డి సుధాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ నర్సంపేట కోర్ట్ ఏజీపీ బండి శివకుమార్, నాయకులు కొల్లి సుబ్బారెడ్డి కుసుమ చెన్నకేశవులు ఈదునూరి సాయికృష్ణ, చల్ల శ్రీపాల్ రెడ్డి చల్ల పాపిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,రామారాపు రాము,మాజీ సర్పంచ్ శ్రీధర్, చంద్రు,ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు

సీపీని కలిసిన కమాండెంట్

అక్షరదర్బార్, హన్మకొండ: వరంగల్ పోలీస్ కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సన్‌ప్రీత్ సింగ్‌ను మామునూరు ఫోర్త్ బెటాలియన్ కమాండెంట్ బీ రామ్ ప్రకాష్ కలిశారు. సీపీకి పూల మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా కమాండెంట్ బీ రామ్ ప్రకాష్ శాంతి భద్రతలు నెలకొల్పుటలో అన్ని విధాలా సహకరిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ పీకే ప్రసాద్, రిజర్వు ఇన్స్పెక్టర్లు రవి, పురుషోత్తం రెడ్డి, వెంకటేశ్వర్లు, అశోక్, కృష్ణ తదితరులున్నారు.

బెటర్ మెంట్ క్వార్టర్స్ కౌన్సెలింగ్

- 60 క్వార్టర్ల కేటాయింపు

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : భూపాలపల్లి ఏరియాలో పనిచేస్తున్న సింగరేణి కార్మికులకు గురువారం స్థానిక మైన్స్ రెస్క్యూ స్టేషన్ లో బెటర్ మెంట్ క్వార్టర్ కౌన్సిలింగ్ నిర్వహించినట్లు ఇన్చార్జి ఏరియా అధికార ప్రతినిధి జి. రాజు తెలిపారు. ఆయా కాలనీలోని టిటుఎండి(సుభాష్ కాలనీ, 1000 క్వార్టర్స్) రామప్ప కాలనీలలోని 83 ఖాళీ క్వార్టర్లకు 352 మంది ఉద్యోగులను ఈ కౌన్సిలింగ్ కి పిలిచినట్లు తెలిపారు. ఇందులో 60 మంది తమకు నచ్చిన క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారని, ఇంకా 23 క్వార్టర్లు మిగిలిపోయినట్లు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఏరియా ఎస్ఓటు జీఎం కవీంద్ర, కేటీకే వన్ గ్రూప్ ఏజెంట్ జె. వెంకటరమణ, ఏరియా ఇంజనీర్ రామకృష్ణారెడ్డి, డిజిఎం (సివిల్) వి. రవి కుమార్, డివైపిఎం క్రాంతి కుమా ర్, సీనియర్ అసిస్టెంట్ ఏ.ప్రణయ్ సాగర్ పాల్గొన్నారు

రాజీవ్ యువ వికాస్ ను సద్వినియోగం చేసుకోవాలి

నర్సంపేట బ్లాక్ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ డ్యాగం శివాజీ

అక్షరదర్బార్,నర్సంపేట: మండలంలోని నిరుద్యోగ యువత యువ రాజీవ్ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని నర్సంపేట బ్లాక్ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ డ్యాగం శివాజీ అన్నారు. గురువారం నర్సంపేట పట్టణంలో జరిగిన సమావేశంలో నర్సంపేట బ్లాక్ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ డ్యాగం శివాజీ మాట్లాడుతూ ఎస్సీ ,ఎస్టీ ,బీసీ ,మైనార్టీల కార్పొరేషన్ల ద్వారా రూ. 6వేల కోట్లతో రాజీవ్ యువ వికాస పథకాన్ని ప్రభుత్వం తీసుకురావడం హర్షనీయమన్నారు. మండలంలోని నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకోవాలని డ్యాగం శివాజీ కోరారు.

పడాల రాజుపై అట్రాసిటీ కేసు

అక్షర దర్బార్, మహబూబాబాద్ : డబ్బులు ఇవ్వాలని ఓ యువకుడిని డిమాండ్ చేస్తూ, అక్రమంగా మిల్లులోకి చొరపడి కులం పేరుతో దూషించిన వ్యక్తిపై కేసుముద్రం పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు ఎస్ఐ కథనం ప్రకారం.. నెక్కొండ మండలం పెద్దకొర్పోలు గ్రామానికి చెందిన చెరుకు యాకాంత్, పడాల రాజుతో పాటు మరో ముగ్గురు వ్యక్తులు కలిసి జరగని నగదు బదిలీ లావాదేవీ జరిగినట్లుగా చిత్రీకరించి డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారని తెలిపారు. పలుమార్లు భయభ్రాంతులకు గురి చేశారని పేర్కొన్నారు. అక్రమంగా మిల్లులోకి చొరబడి కులం పేరుతో దూషించడమే కాకుండా ఫర్నిచర్ ధ్వంసం చేశారని పేర్కొన్నారు. దీంతో బాధితుడు బిర్రు సందీప్ ఫిర్యాదు మేరకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా తెలిపారు.

కొండా వర్సెస్ సారయ్య

తూర్పు కాంగ్రెస్‌లో ఎవరికి వారే..

- రెండు వర్గాలుగా పార్టీ శ్రేణులు
- పోటాపోటీ కార్యక్రమాలతో కార్యకర్తల్లో అయోమయం
- సీఎం చిత్రపటాలకు క్షీరాభిషేకంతో మరోమారు బహిర్గతం

అక్షరదర్బార్, వరంగల్: వరంగల్ తూర్పు కాంగ్రెస్‌లో వర్గ విభేదాలు మరోసారి రచ్చకెక్కాయి. మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య వర్గాల మధ్య ఆధిపత్య పోరు చర్చనీయమైంది. ఎవరికి వారే అన్నట్లుగా పోటాపోటీగా పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తుండటంతో శ్రేణుల్లో గందరగోళం నెలకొంది. శాసనసభలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసినందుకుగాను సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి మంగళవారం వరంగల్ పోచమ్మ మైదాన్ కూడలిలో మంత్రి కొండా సురేఖ వర్గీయులు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈక్రమంలోనే బుధవారం వరంగల్ కాశీబుగ్గ సెంటర్లో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వరంగల్ డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం హాట్‌టాపిక్‌గా మారింది. వరంగల్ తూర్పు కాంగ్రెస్‌లో ఆధిపత్య పోరు అంశం గతంలోనే గాంధీభవన్‌కు చేరింది. పీసీసీ నేతలు సర్దిచెప్పినప్పటికీ సద్దుమణగకపోవడం గమనార్హం.

మచ్చుకు కొన్ని

- గత ఏడాది ఆగస్టు 23న వరంగల్ గోపాలస్వామి గుడి కూడలిలో దుకాణాల తొలగింపు అంశం కొండా మురళి, బస్వరాజు సారయ్య మధ్య వివాదానికి కారణమైంది. చిరు వ్యాపారుల డబ్బాలను గ్రేటర్ వరంగల్ సిబ్బంది తొలగించడం వెనుక సారయ్య ఉన్నాడని ప్రచారం జరగడంతో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి పరామర్శకు వచ్చారు. ఈక్రమంలోనే సారయ్యపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బహిరంగంగా ఆయనపై ఆరోపణలు ఎక్కుపెట్టారు.
- వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, ఎమ్మెల్సీ సారయ్య గత సంవత్సరం ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో తూర్పులోని పలు ప్రాంతాల్లో జాతీయ జెండాలు ఎగరవేశారు. ఖిలా వరంగల్ కోటలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిశారు. మంత్రి పొంగులేటితో కలిసి పలు కార్యక్రమాల్లో సారయ్య, స్వర్ణ చురుగ్గా పాల్గొన్నారు.
- గత సంవత్సరం ఆగస్ట్ 20న ఎంజీఎం కూడలిలో రాజీవ్‌గాంధీ జయంతి కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు. స్థానిక ఎమ్మెల్యే, మంత్రి కొండా సురేఖ దూరంగా ఉండగా, సారయ్య ఎర్రబెల్లి స్వర్ణ, పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఇది కొండా వర్గానికి రుచించలేదు.
- పీసీసీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ బాధ్యతలు చేపట్టడంతో ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపేందుకు వరంగల్ తూర్పు నుంచి ఎర్రబెల్లి స్వర్ణ, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య ఒక వర్గంగా వెళ్లి శుభాకాంక్షలు చెప్పారు. మంత్రి కొండా సురేఖ, మురళి తమ అనుచరులతో పెద్దఎత్తున వాహనాల్లో తరలి వెళ్లి వేర్వేరుగా శుభాకాంక్షలు చెప్పడం చర్చనీయాంశమైంది.

ఈటలకు లడే శివ బర్త్ డే విషెష్..

అక్షర దర్బార్, పరకాల : మల్కాజిగిరి ఎంపీ, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటల రాజేందర్ కు హనుమకొండ జిల్లా బీజేవైఎం సెక్రటరీ లడే శివ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు హైదరాబాదులో ఆయన నివాసంలో ఈటల రాజేందర్ ను కలిసి పూలే బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. శివ మాట్లాడుతూ బీజేపీ పటిష్టతకు కృషి చేస్తున్న ఎంపీ ఈటల రాజేందర్ ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

నిర్భయంగా పరీక్షలు రాయాలి

అక్షర దర్బార్,శాయంపేట : పదో తరగతి విద్యార్థులు నిర్భయంగా వార్షిక పరీక్షలు రాయాలని స్కూల్ అసిస్టెం ట్ సంధ్య అన్నారు. గురువారం పత్తిపాక హైస్కూల్లో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థి , స్కూల్ అసిస్టెంట్ సంధ్య పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్స్, స్కేలు, పెన్నులు అందజేసి మాట్లాడారు. కష్ట పడి చదివి పాఠశాలకు, గురువులకు మంచి పేరు తేవాలని కోరారు. సమావేశంలో హెచ్ఎం మాధవి, శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ తోనే సాధ్యం

భూపాలపల్లి ఎమ్మెల్యే జీఎస్సార్

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : అన్ని వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లులకు ఆమోదం తెలిపినందుకు భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, గొల్లబుద్దారం గ్రామంలో భూపాలపల్లి మండలాధ్యక్షుడు సుంకరి రామచంద్రయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో డీసీసీ అధ్యక్షుడు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే జీఎస్సార్ పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీసీ ఎస్సీ రిజర్వేషన్ బిల్లు ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన గంటన్నరలోపే సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఆమోదింపజేసి చిత్తశుద్ధి నిరూపించుకున్నారన్నారు. ప్రజా ప్రభుత్వం బీసీ కులగణన నిర్వహించి, బీసీ రిజర్వేషన్లను పెంచేలా అసెంబ్లీలో బిల్లు పెట్టి ఆమోదింపజేయడం ద్వారా యావత్ బీసీ సమాజానికి సీఎం రేవంత్ రెడ్డి మేలు చేకూర్చారని కొనియాడారు. రెండు బిల్లులు ఆమోదంతో భారత రాజకీయాలపై సీఎం రేవంత్ రెడ్డి చెరగని ముద్ర వేశారన్నారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

రేగొండలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

అసెంబ్లీలో బిల్లుల ఆమోదం హర్షణీయం

అక్షర దర్బార్, రేగొండ/దుగ్గొండి: బీసీ రిజర్వేషన్ తో పాటు ఎస్సీ వర్గీకరణ బిల్లులకు అసెంబ్లీలో ఏకగ్రీవ ఆమోదం తెలిపినందుకు హర్షం వ్యక్తం చేస్తూ రేగొండ, దుగ్గొండి మండల కేంద్రాల్లో కాంగ్రెస్ శ్రేణులు గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా భూపాలపల్లి వ్యవసాయ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యకుడు తోకల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా నలుగుతున్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదింపజేయడం చరిత్రాత్మకమని అన్నారు. కార్యక్రమంలో రేగొండ మండల అధ్యక్షుడు ఇప్పాకాయల నర్సయ్య, నాయకులు, పీఏసీఎస్ చైర్మన్ నడిపెల్లి విజన్ రావు, బుగులోని జాతర చైర్మన్ రొంటాల వెంకటస్వామి, పీఏసీఎస్ డైరెక్టర్ చల్లగురుగుల సుదర్శన్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు పొనుగంటి వీరబ్రహ్మం, మండల మహిళా అధ్యక్షురాలు బూర్గుల ప్రమోదా దేవి, నాయకులు మేకల బిక్షపతి, పున్నం రవి, మైస బిక్షపతి, తిరుమలగిరి గ్రామ కమిటీ అధ్యక్షుడు నిమ్మల విజేందర్, పల్నాటీ శ్రీను, దుగ్గొండి మండల అధ్యక్షులు ఎర్రల్ల బాబు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్లు కిరణ్ రెడ్డి , నరసింగరావు దంజ్యానాయక్.రామారావురవివర్మ,,శివాజీ.ప్రకాశ్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

దుగ్గొండిలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న శ్రీనివాస్ రెడ్డి

సంతోష్ కుటుంబానికి అండగా ఉంటా

అక్షర దర్బార్,తొర్రూరు : కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మండలంలోని హరిపిరాల గ్రామానికి చెందిన సుంచు సంతోష్ తండ్రి రాములు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, జాటోత్ నెహ్రూ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యా నాయక్, తొర్రూరు పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, నాయకులు చాపల బాపురెడ్డి, మంగళపల్లి రామచంద్రయ్య, సురేందర్ రెడ్డి, చెవిటి సధాకర్, తూణం శ్రావణ్ కుమార్, దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతకు తిలోదకాలు..!

- కేసముద్రం మండలంలో నాసిరకంగా సీసీ రోడ్ల నిర్మాణం
- ఇచ్చుకో.. పుచ్చుకో.. దంచుకో అన్న చందంగా అధికారుల తీరు
- ఒకటి రెండు గ్రామాల్లో మినహా అంతటా నాసిరకం పనులే
- కరువైన క్వాలిటీ అధికారుల పర్యవేక్షణ
- సంబంధిత అధికారుల జాడే లేదు

అక్షర దర్బార్, కేసముద్రం : ఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద సీసీ రోడ్ల నిర్మాణం కొరకు కేసముద్రం మండలంలోని వివిధ గ్రామాలకు మూడు కోట్ల పది లక్షల రూపాయల నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది.దీంతో మండలంలోని పలు గ్రామాలలో ఇప్పటికే సగానికి పైగా సీసీ రోడ్ల నిర్మాణం పనులు పూర్తికాగా, మరికొన్ని గ్రామాలలో నిర్మాణ దశలోనే పనులు కొనసాగుతున్నాయి. అయితే కాంట్రాక్టర్లు నిధులను ఇస్తారాజ్యంగా ఖర్చు చేస్తు నాసిరకం పనులు చేస్తున్నా అధికారులు ఏమాత్రం పట్టింపు లేనట్టు ఉండటం పట్ల మండల ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు.ప్రతిపాదనలకు తగ్గట్టుగా పనులలో నాణ్యత లేదంటూ స్థానికులు,ప్రజా సంఘాల నాయకులు కాంట్రాక్టర్ల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పనులను దగ్గరుండి పర్యవేక్షించాల్సిన పంచాయతీరాజ్ ఏఈలు,క్వాలిటీ కంట్రోల్ అధికారులు నిర్లక్ష్యం వహించడంతోనే ఇదంతా జరుగుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు.పది కాలాలపాటు ఉండాల్సిన రోడ్లు పట్టుమని పది రోజులైనా ఉంటుందా అంటూ జనాలు ముక్కున వేలేసుకుని పక్కున నవ్వుతున్నారు.ఒకపక్క తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏరులలో వాగులలో ఇసుకను అక్రమంగా తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెబుతున్నప్పటి కాంట్రాక్టర్లు లెక్కచేయకుండా ఏరులలో వాగులలోనే నాణ్యతలేని ఇసుకను తీసుకొచ్చి రోడ్ల నిర్మాణానికి వినియోగిస్తున్నారు.అలాగే సిమెంటుకు బదులుగా అధిక మొత్తంలో డస్ట్ ను ఉపయోగించడంతో రోడ్ల నిర్మాణంలో నాణ్యత లోపిస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రోడ్ల నిర్మాణం చేపట్టే కాంట్రాక్టర్లు అధికార పార్టీకి చెందిన వారవడంతో అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తూ వారి అండదండలు మెండుగా ఉండటం మూలంగానే ఇలా బరితెగుస్తూ ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ప్రజాధనం దుర్వినియోగం

ప్రజలు కష్టపడి వివిధ పన్నుల రూపంలో గ్రామ పంచాయతీలకు ఆదాయాలను కల్పిస్తుంటే దానిని జాగ్రత్తగా వినియోగించాల్సిన ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం వహిస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని పలువురు బహిరంగంగా చర్చించుకుంటున్నారు.గ్రామాలలో చాలా అభివృద్ధి పనులు చేపడుతున్నామని అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు,నాయకులు గొప్పలు చెప్పుకుంటూనే నాణ్యత లేని సిసి రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నారని మేధావులు మండిపడుతున్నారు.అధికార పార్టీ పెద్దల అండదండలు ఉన్నాయని,అడిగేవారే ఎవరు లేరని? కాంట్రాక్టర్లు ఇష్టారీతిన రోడ్ల నిర్మాణం చేపడుతున్నాడని పలువురు పేర్కొంటున్నారు.సంబంధిత అధికారుల పర్యవేక్షణలో నిర్మించాల్సిన రోడ్లలో అధికారుల అలసత్వం జోరుగా కనిపిస్తుంది.ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి సదరు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని నాణ్యతతో కూడిన అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే నాణ్యత లేని సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్న కాంట్రాక్టర్ల పై చర్యలు తీసుకుని బిల్లులను నిలిపివేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. మరి అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలి మరి..!

మీపైనే కమిషనరేట్ కీర్తి ప్రతిష్టలు

- ముందస్తు సమాచారం సేకరించటమే మీ లక్ష్యం
- ఎస్బీ అధికారులు, సిబ్బందితో సీపీ సన్ ప్రీత్ సింగ్

అక్షరదర్బార్, హనుమకొండ: చట్టవ్యతిరేక కార్యకలపాలపై ముందస్తు సమాచారాన్ని సేకరించడం స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది ప్రధాన కర్తవ్యమని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. గురువారం వరంగల్ కమిషనరేట్ స్పెషల్ బ్రాంచ్ విభాగానికి చెందిన అధికారులు, సిబ్బందితో ఆయన పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా పోలీసు అధికారులు నిర్వహిస్తున్న విధుల తీరు తెన్నులపై సీపీ అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహించే స్పెషల్ బ్రాంచ్ అధికారులు ఖచ్చితమైన సమాచారాన్ని ఖచ్చితమైన సమయానికి అందజేయాలని, స్థానికంగా ఏం జరుగుతుందో ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరించాలని పేర్కొన్నారు. రౌడీ షీటర్ల ప్రస్తుత స్థితిగతులపై ఆరా తీయడం, భూకబ్జాదారులకు పాల్పడే వారి సమాచారాన్ని సేకరించాలని, అధికారులు క్షేత్ర స్థాయిలో ఎక్కువ సమాయాన్ని కేటాయించాలని చెప్పారు. భవిష్యత్తులో జరిగే సంఘటనలపై నిఘా వుండాలని. తక్కువ మాట్లాడుతూ ఎక్కువ సమాచారాన్ని సేకరించాలని, పాస్‌పోర్ట్ విచారణ త్వరగా పూర్తి చేయాల్సిన బాధ్యత మీపై వుందని, ముఖ్యంగా నీజాయితీగా పని చేయాలని అన్నారు. ప్రతిభ కనబరిచిన వారికి రివార్డులు అందజేయబడుతాయని, వరంగల్ పోలీస్ కమిషనరేట్ కిర్తీ ప్రతిష్టలు స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది పైనే అధారపడి వున్నాయని వరంగల్ పోలీస్ కమిషనర్ చెప్పారు. ఈ సమావేశంలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీలు జితేంద్ రెడ్డి, పార్థసారధి, రాజు, గురుస్వామి, శేకర్, సంజీవ్, చంద్రమోహన్, డీఏఓ ఇషాక్‌తో పాటు ఎస్ఐలు, ఏఎస్ఐలు, హెడ్‌కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్ళు పాల్గొన్నారు.

విజయచందర్ రెడ్డిని పరామర్శిస్తున్న ఎర్ర రామన్న

విజయచందర్ రెడ్డికి ఎర్ర రామన్న పరామర్శ..

అక్షర దర్బార్, పరకాల : బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతుండగా గురువారం హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎర్ర రామన్న వారి నివాసంలో కలసి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని మళ్ళీ తన వైద్య వృత్తి తో పాటు బీజేపీ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఆయన తోపాటు పరకాల బిజెపి పట్టణ మాజీ అధ్యక్షుడు మార్త బిక్షపతి, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఏడాదిలో ముగ్గురు..

- ఏసీబీ వలలో సబ్ రిజిస్ట్రార్లు
- గత జూలైలో పరకాల సబ్ రిజిస్ట్రార్ సునీత..
- మార్చి నెలలో మానుకోట సబ్ రిజిస్ట్రార్ తస్లీమా అరెస్ట్
- ఆదాయానికి మించి ఆస్తుల కేసులో రిమాండ్..
- తాజాగా ఏసీబీ వలకు స్టేషన్ ఘన్‌పూర్ సబ్ రిజిస్ట్రార్ రామకృష్ణ
- రూ. 18 వేలు లంచం తీసుకుంటుండగా పట్టివేత
- అక్రమాలకు అడ్డాగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు
- నిత్యం వార్తల్లో నిలుస్తున్న హన్మకొండలోని రిజిస్ట్రేషన్ ఆఫీస్
- ఇద్దరు సబ్ రిజిస్ట్రార్లు, పెద్ద సారుపైనా అనేక ఆరోపణలు !
- ఇటీవల అక్షరదర్బార్‌లో కథనాలు

ఏసీబీ అధికారులకు చిక్కిన సబ్ రిజిస్ట్రార్ రామకృష్ణ

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: ఉమ్మడి జిల్లాలోని రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో అవినీతి రాజ్యమేలుతోంది. అనుమతి లేని లేఔట్లు, వెంచర్లలోని ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేస్తూ కొందరు అధికారులు కోట్లు గడిస్తున్నారు. జిల్లాలోని మొత్తం 12 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలుండగా.. అన్ని అక్రమాలకు అడ్డాగా మారాయనే ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. లంచగొండి ఆఫీసర్లు ఏసీబీకి పట్టుబడుతున్నా మిగిలిన వారిలో మార్పు రావడంలేదు. గత మార్చిలో మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడిన సంగతి తెలిసిందే. అక్రమాస్తుల కేసులో అరెస్టై జైలుకు వెళ్లిన విషయం కూడా విధితమే. నాలుగు నెలల తర్వాత పరకాల సబ్ రిజిస్ట్రార్ సునీత లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరికిపోవడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఈక్రమంలోనే తాజాగా స్టేషన్ ఘనపూర్ సబ్ రిజిస్ట్రార్ రామకృష్ణ లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడటం కలకలం రేపుతోంది. హనుమకొండలోని రిజిస్ట్రేషన్ కార్యాలయంలోనూ అధికారుల అక్రమాలపై అక్షర దర్బార్ తాజాగా కథనాలు ప్రచురించిన సంగతి తెలిసిందే. మొత్తంగా రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో అవినీతికి వరుసగా జరుగుతున్న ఏసీబీ రైడ్సే ఉదహరణగా చెప్పుకోవచ్చు.

గత జూలైలో పరకాల సబ్ రిజిస్ట్రార్ సునీత

లంచం తీసుకుంటూ హనుమకొండ జిల్లా పరకాల సబ్ రిజిస్ట్రార్ సునీత గత సంవత్సరం జూలై 25న రెడ్‌హ్యాండెడ్‌గా ఏసీబీకి చిక్కారు. పరకాల మునిసిపాలిటీ పరిధిలోని సీతారాంపురానికి చెందిన లడే రాజేశ్వర్‌రావు, సాంబలక్ష్మి దంపతులు తమ పేరిట ఉన్న 1173 గజాల భూమిని వారసత్వంగా తమ ఇద్దరు కుమారులకు గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేసేందుకు నిర్ణయించుకున్నారు. డాక్యుమెంట్ రైటర్ బొట్ల నరేశ్ ద్వారా సబ్ రిజిస్ట్రార్ సునీతను సంప్రదించారు. అందుకు ఆమె రూ.80 వేలు లంచం డిమాండ్ చేశారు. దీంతో రాజేశ్వరరావు ఆయన కుమారులు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. రూ.80 వేలను డాక్యుమెంట్ రైటర్ బొట్ల నరేశ్‌కు ఇచ్చారు. అదే సమయంలో దాడి చేసిన ఏసీబీ అధికారులు డాక్యుమెంట్ రైటర్‌తో పాటు సబ్ రిజిస్ట్రార్ సునీతను అరెస్టు చేశారు.

మానుకోట సబ్ రిజిస్ట్రార్ తస్లీమా రిమాండ్

2024 మార్చి 22న లంచం తీసుకుంటూ మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ తస్లీమా నస్రీన్ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. దంతాలపల్లి మండలం దాట్ల గ్రామానికి చెందిన హరీష్ 128 గజాల స్థలం కొనుగోలు చేశాడు. రిజిస్ట్రేషన్ కోసం గజానికి రూ.200 లంచం ఇవ్వాలని తస్లీమా డిమాండ్ చేశారు. అంత ఇచ్చుకోలేనని చెప్పి గజానికి 150 చొప్పున ఇచ్చేందుకు ఒప్పందం చేసుకున్నాడు. అనంతరం బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. తస్లీమాకు డబ్బులు ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. రూ.19,200 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండా అవుట్ సోర్సింగ్ సిబ్బంది వద్ద గల రూ.1 లక్ష 70 వేలను స్వాధీనం చేసుకుని అతనిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వరంగల్, ములుగు, సూర్యాపేట తదితర ప్రాంతాల్లోని తస్లీమా బంధువుల నివాసాల్లోనూ సోదాలు నిర్వహించి అక్రమాస్తులను గుర్తించారు. తస్లీమాను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన సంగతి తెలిసిందే.

రూ. 18 వేలు తీసుకుంటూ..

జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్ సబ్ రిజిస్ట్రార్ రామకృష్ణ ఏసీబీ అధికారులకు చిక్కాడు. ఇంటి రిజిస్ట్రేషన్ కోసం బాధితుడిని లంచం డిమాండ్ చేయగా ఏసీబీని ఆశ్రయించాడు. ఈక్రమంలోనే గురువారం రూ. 18 వేలు లంచం తీసుకుంటుండగా.. ఏసీబీ అధికారులు రెండ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అలాగే ప్రైవేట్ అసిస్టెంట్ రమేష్‌ను కూడా అదుపులోకి తీసుకున్నారు. సబ్ రిజిస్ట్రార్ 6 నెలల ముందే జనగామ నుంచి స్టేషన్ ఘన్ పూర్‌కు బదిలీపై వచ్చినట్లు సమాచారం. వరంగల్ ఏసీబీ డీఎస్పీ సాంబయ్య నేతృత్వంలో అధికారులు దాడులు చేపట్టారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు జిల్లాలో కలకలం రేపాయి.

ఎరుపెక్కిన దండకారణ్యం

- ఛత్తీస్ గఢ్ లో రెండు వేర్వేరు ఎన్ కౌంటర్లు
- 30 మంది నక్సల్స్ హతం !
- ఎదురుకాల్పుల్లో జవాను సైతం మృతి
- మరణాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ?
- భారీ విజయం సాధించామన్న అమిత్ షా

అక్షరదర్బార్, వరంగల్: ఛత్తీస్గఢ్ బీజాపూర్ అడవులు మరోసారి కాల్పుల మోతతో దద్దరిల్లాయి. ఒకేరోజు భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య జరిగిన రెండు వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 30 మంది నక్సలైట్లు హతమయ్యారు. బీజాపుర్లో 26 మంది, కాంకెర్ ప్రాంతంలో నలుగురు మావోయిస్టులు మరణించినట్లు అధికారులు తెలిపారు. ఈ ఎదురుకాల్పుల్లో జిల్లా రిజర్వ్ గార్డ్కు చెందిన ఒక జవాను అమరుడైనట్లు పేర్కొన్నారు. మరణాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం.

అండ్రి అడవుల్లో కాల్పుల మోత

బీజాపూర్ – దంతెవాడ జిల్లాల సరిహద్దులో ఉన్న గంగలూరు పరిధి అండ్రి అడవుల్లో పెద్దఎత్తున మావోయిస్టులు ఉన్నారనే సమాచారంతో సంయుక్త బలగాలు గురువారం ఉదయం అడవుల్లో కూంబింగ్ చేపట్టాయి. ఈక్రమంలో ఇరువర్గాల మధ్య ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. ఘటనాస్థలిలో 26 మంది నక్సల్స్ మృతదేహాలతో పాటు తుపాకులు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. బీజాపూర్ ఎదురుకాల్పుల్లో ఓ జవాను కూడా ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు. ఇక, ఇదే సమయం లో కాంకెర్ జిల్లాలోనూ ఎన్‌కౌంటర్ జరిగింది. ఇక్కడ డీఆర్‌జీ, బీఎస్‌ఎఫ్ సిబ్బంది సంయుక్తంగా జరిపిన ఆపరేషన్‌లో నలుగు రు మావోయిస్టులు హతమయ్యారు. రెండు జిల్లాల్లోనూ ప్రస్తుతం యాంటీ–నక్సల్స్ ఆపరేషన్ కొనసాగుతోంది.

2026 నాటికి నక్సల్ రహిత దేశం : అమిత్ షా

ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్లలో భద్రతాదళాలు భారీ విజయం సాధించాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ప్రధాని మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నక్సలైట్ల పట్ల కఠిన వైఖరి అవలంబిస్తోందని అన్నారు. 2026 మార్చి 31 నాటికి దేశం నక్సల్ రహితంగా ఉంటుందని అమిత్‌షా విశ్వాసం వ్యక్తం చేశారు.

రూ.1071.48 కోట్లు..

బల్దియా బడ్జెట్ ఆమోదించిన కౌన్సిల్

బడ్జెట్ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సురేఖ

అక్షరదర్బార్, వరంగల్: వరంగల్ మహా నగర పాలక సంస్థకు సంబంధించిన 2025–26 సంవత్సరానికి గాను ముసాయిదా బడ్జెట్ రూ.1071 కోట్ల 48 లక్షల అంచనాలను మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన గురువారం పాలకవర్గం ఆమోదించింది. ముందుగా మాజీ కౌన్సిలర్ ఏకుల కొర్నేల్ మరణం పట్ల కౌన్సిల్ 2 నిమిషాల మౌనం పాటించింది. ఈ సమావేశంలో 1/3 కోరం హాజరైన తదుపరి బడ్జెట్ సమావేశం ప్రారంభించగా బల్దియా అకౌంట్స్ అధికారి సరిత అంచనాలను వెల్లడించారు. రూ.1071 కోట్ల 48 లక్షల అంచనాలతో రూపొందించిన బడ్జెట్‌కు సభ్యులు ఏకగ్రీవంగా అంగీకారం తెలపడంతో పాలకవర్గం బడ్జెట్ ను ఆమోదించింది. ఇందులో రూ.337 కోట్ల 38 లక్షలు సాధారణ పన్నుల ద్వారా, రూ.728 కోట్ల 10 లక్షలు వివిధ గ్రాంట్ల ద్వారా, రూ 600 కోట్లు డిపాజిట్లు, అడ్వాన్సుల ద్వారా సమకూరుతుందని అంచనా వేశారు. మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ.. గ్రేటర్ వరంగల్ సర్వతోముఖాభివృద్ధియే ధ్యేయంగా 2025– 26 సంవత్సరపు బల్దియా మహా బడ్జెట్‌ను 1071.48 కోట్ల రూపాయలతో ప్రవేశపెట్టి ఆమోదించామన్నారు. అభివృద్ధిలో మనమందరం భాగస్వాములు కావాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్‌పై ప్రత్యేక దృష్టి సారించి నగరాన్ని అన్ని విధాల సుందరంగా తీర్చిదిద్దాలనే సదుద్దేశంతో టెల్ పార్క్ , విమానాశ్రయం, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, స్ట్రాంగ్ వాటర్ డ్రైన్, ఇన్నర్ రింగ్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్ల ఏర్పాటుకు శరవేగంగా ముందుకెళ్తున్నట్లు తెలిపారు రాజకీయాలకతీతంగా వరంగల్ నగరాభివృద్ధికి అందరు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ ... ముఖ్యమంత్రి, మున్సిపల్, పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి రేవంత్ రెడ్డి దిశా నిర్దేశనంలో జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యేలు, ఎంఎల్‌సీలు, కార్పొరేటర్ల సహకారంతో గ్రేటర్ వరంగల్ నగరాన్ని అభివృద్ధి పరిచేందుకు నిరంతరం శ్రమిస్తున్నామన్నారు. అందరి సహకారంతో రానున్న రోజుల్లో వరంగల్ నగరాన్ని రాష్ట్రంలోనే ఉత్తమ నగరంగా అభివృద్ధి చేస్తామన్నారు. అభివృద్ధికి బడ్జెట్ దిక్సూచి అని, ప్రజలపై భారం లేకుండా పాలకవర్గ బడ్జెట్ ను ప్రవేశ పెట్టామన్నారు. వర్ధన్నపేట, పరకాల ఎమ్మెల్యేలు కేఆర్ నాగరాజు, రేవూరి ప్రకాశ్‌రెడ్డి కలెక్టర్ పి. ప్రావీణ్య , జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే, డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్, కార్పొరేటర్లు, బల్దియా వింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

23న జనరల్ బాడీ సమావేశం

పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థులకు ఈవీ శ్రీనివాస్ రావు పిలుపు

అక్షరదర్బార్, హనుమకొండ: వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థుల సంఘం అడ్ హాక్ కమిటీ సభ్యుల సమావేశం గురువారం సంఘం కన్వీనర్ ఈవీ శ్రీనివాస్ రావు అధ్యక్షతన సంఘ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఈవీ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ఈనెల 23న జరిగే జనరల్ బాడీ మీటింగ్ కి పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరు కావాలని, సంఘ సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలని సంఘ అడ్ హాక్ కమిటీ సభ్యులను కోరారు. ఈ సమావేశంలో అడ్ హాక్ కమిటీ సలహాదారులు టీఎన్ స్వామి, సభ్యులు మేకల అక్షయ్ కుమార్, బొద్దిరెడ్డి సతీష్ రెడ్డి, ఈ శ్రీనివాస్ రావు, ఉమేందర్, దొడ్డిపల్లి కుమార్, రాజు, రజిత, భిక్షపతి, వసంత్, ఆరిఫ్, సామ్రాట్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278★ RNI NO. TELTEL/2022/81915